క్లుప్తంగా

సినిమాలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర తొలగించాలి

నల్లగొండ టూటౌన్ : దసరా సినిమాలో అంగన్‌వాడీ టీచర్లను అవమానించే పాత్రను తొలగించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు కోడిగుడ్లు దొంగతనం చేసే ఉద్యోగులుగా చిత్రీకరించిన సన్నివేశాన్ని తక్షణమే తీసేయాలని కోరారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులను అభినందిస్తున్న న్యాయవాదులు

చిట్యాల : రామన్నపేట కోర్టు బార్ అసోసియేషన్‌కు నిర్వహించిన ఎన్నికల్లో మండల కేంద్రానికి చెందిన పలువురు న్యాయవాదులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పంతంగి శోభన్ బాబు అధ్యక్షుడిగా, పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన యేళ్ల శ్రీశైలం ఉపాధ్యక్షుడిగా, ఇందిరానగర్‌కు చెందిన నోముల స్వామి కోశాధికారిగా ఎన్నికయ్యారు. వారిని న్యాయవాదులు గాలి లింగయ్య, కేమ రామదాసు తదితరులు అభినందించారు.

రథోత్సవానికి తరలిరావాలి

కేతేపల్లి : మండలంలోని బండపాలెం గ్రామంలో శనివారం రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గుట్టపై నిర్వహిస్తున్న రథోత్సవ కార్యక్రమానికి భక్తులు తరలిరావాలని సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ మారం మీనారెడ్డి శుక్రవారం కోరారు.

పేద కుటుంబానికి చేయూత

నకిరేకల్ : పట్టణంలోని తాటికల్ రోడ్డుకు చెందిన నిరుపేద మర్రి వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందాడు. దీంతో బీద వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్షతో మృతుడి భార్యకు కిరాణదుకాణం, కుట్టు మిషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా దుకాణాన్ని శుక్రవారం ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు బాణాల రాంరెడ్డి, లాజరస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'పనిబంద్'ను జయప్రదం చేయాలి

నల్లగొండ టూటౌన్ : ప్రతి నెల మాదిరిగానే నేడు (ఏప్రిల్ 1న) కమ్మరి, వడ్రంగి కార్పెంటర్ల పనిబంద్ కార్యక్రమం జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. శుక్రవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన కమ్మరి, వడ్రంగి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సైదాచారి, ప్రభుచారి, జనార్దన్‌చారి, జగదీశ్వరచారి పాల్గొన్నారు.

పంచాయతీలకు సత్కారం

నకిరేకల్ : మండలంలోని 13గ్రామపంచాయతీలు వివిధ కేటగిరిల్లో మండల స్థాయిలో ఎంపికయ్యాయి. దీంతో అవార్డుల ప్రధానోత్సవాన్ని శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సర్పంచ్‌లకు, కార్యదర్శులు, ఎంపీటీసీలకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ ధనలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ అలివేలు, నాగలక్ష్మి, ఏపీఓ తదితరులు ఉన్నారు.

పరీక్ష కేంద్రం పరిశీలన

కనగల్ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏప్రిల్ 3నుంచి జరగనున్న పదోతరగతి పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ తరి రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండల వ్యాప్తంగా 275మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ విధిస్తు న్నట్లు, జిరాక్స్ సెంటర్ల వారికి సూచనలు చేశారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్ : మండలంలోని పర్వతగిరికి చెందిన చనగాని రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో శుక్రవారం ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు మృతురాలి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బోయినపల్లి ఎంపీటీసీ మేరెడ్డ సరస్వతీసుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వసతుల కల్పనకు ప్రాధాన్యం

కేతేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి వాటిని అభివృద్ధి చేసేందుకు హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) అధిక ప్రాధాన్యం ఇస్తుందని సంస్థ డీజీఎం గంగవరపు అంకయ్య అన్నారు. మండలంలోని కొండకిందిగూడెం ప్రాథమిక పాఠశాలలో రూ.10లక్షలతో హెచ్‌పీసీఎల్ సీఎస్‌ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్, విద్యార్థులకు మరుగుదొడ్లను, 30 డెస్క్ బెంచీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలల్లో సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోలి మంజుల వేణుమాధవరెడ్డి, ఉపసర్పంచ్ ప్రభాకర్, ఎస్‌ఎంసీ చైర్మన్ సైదులు, హెచ్‌ఎం తిరుమల్, హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు వేసవి భత్యం ఊసేదీ?

- కొత్త సాఫ్ట్‌వేర్‌లో ఆప్షన్ తొలగించిన కేంద్రం
- తగ్గనున్న ఉపాధి కూలీల సంఖ్య
- గతంలో మాదిరిగా కొనసాగించాలని డిమాండ్

మునుగోడు : ఉపాధిహామీ పథకం పనులకు వెళ్తున్న కూలీలకు ప్రభుత్వం ప్రతి ఏటా వేసవికాలంలో అందించే అదనంగా అందించే భత్యం ఊసేలేకుండా పోయింది. అధికారులు ఫిబ్రవరిలోనే కూలీలకు వెల్లడించి పనులకు వచ్చేలా ప్రోత్సహించేవారు. కానీ ఈ ఏడాది ఆ వేసవి భత్యం ఇవ్వకుండానే కూలీలతో పనులు చేయించుకుంటున్నారు.అయితే మార్చి నుంచి జూన్ వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే నేపథ్యంలో కూలీలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 20నుంచి 30శాతం అదనపు భత్యం చెల్లించేది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగిన టీసీఎస్ సాఫ్ట్‌వేర్‌లో ఉన్న ఆప్షన్‌ను కేంద్రం కొత్తగా తెచ్చిన ఎన్‌ఐసీ సాఫ్ట్‌వేర్‌లో తొలగించింది. దీంతో కొత్త సాఫ్ట్‌వేర్‌లో అదనపు భత్యం ఊసే లేకపోవడంతో కూలీలు ఆందోళన చెందుతున్నారు. కొత్త సాఫ్ట్‌వేర్‌లో సైతం గతంలో ఉన్న విధంగానే వేసవి భత్యాలకు సంబంధించిన ఆప్షన్‌ను ఉంచాలని కూలీలు కోరుతున్నారు.



మునుగోడులో చేపల చెరువు పనులు చేస్తున్న ఉపాధి కూలీలు (ఫైల్)

ప్రస్తుతం రోజువారీ కూలీ రూ.145లోపే..

ప్రస్తుతం ఉపాధిహామీ పనులకు వెళ్తున్న కూలీలకు చేసే పనిని బట్టి రూ.120 నుంచి రూ.145వరకు మాత్రమే కూలీ డబ్బులు వస్తున్నాయి. అదే గతంలో ప్రభుత్వం వేసవి భత్యం చెల్లించి ఉంటే ఫిబ్రవరి మాసంలో కూలీలకు రూ.145కి అదనంగా 25శాతం అదనపు కూలీ మరో రూ.35కలిపితే రూ.180, మార్చి మాసంలో 30శాతం కలిపితే రూ.195కుపైగా డబ్బులు వచ్చేవి. కానీ ఈ ఏడాది ఆ డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రస్తుతం ఒక్కోక కూలీకి రోజుకు రూ.145కు మించి డబ్బులు అందడం లేదు.

2వేల712 మంది కూలీలు పనులకు..

మండలంలోని 27గ్రామాల్లో మొత్తం 11వేల 531జాబ్‌కార్డులు ఉండగా అందులో 24వేల 297మంది కూలీలు పనిచేసే అవకాశం అధికారులు కల్పించారు. అయితే అందులో ప్రస్తుతం 2వేల712 మంది కూలీలు మాత్రమే పనులకు వస్తున్నారు. గతంలో కంటే కూలీలు అతి తక్కువగా వస్తుండటంతో జిల్లా అధికారులు మండల అధికారులపై వత్తిడి పెంచి ఉపాధి పనులకు అధికంగా కూలీలు వచ్చేలా చొరవ చూపాలని దేశాలు జారీ చేస్తున్నారు. గతంలో వేసవికాలంలో అందించిన అదనపు కూలీ ఈ ఏడాది కూడా అందిస్తే కొంత మంది కూలీలు పనులకు వచ్చే అవకాశం ఉండేదని ప్రజా ప్రతినిధులు, కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వేసవి భత్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ఉపాధి కూలీలు కోరుతున్నారు.

భత్యం ఇచ్చేది, లేనిది చెప్పడం లేదు



గతంలో ఎండకాలంలో పనిచేస్తే అదనపు భత్యం వస్తుందని అధికారులు చెప్పేవారు. కానీ ఈ ఏడాది ఇస్తారో ఇవ్వరో కూడా ఎవ్వరు చెప్పడం లేదు. మేము రోజు పనికి వెళ్తున్నాం. చేసిన పనులకు రోజుకు వారీగా రూ.145కూలీ మాత్రమే వస్తున్నాయి. కనీం రూ.250 ఇస్తే బాగుండు.

– గుండాల యాదమ్మ, కూలీ మునుగోడు

ఎండలో పనిచేయలేకపోతున్నాం



వారం, పది రోజుల నుంచి ఎండలు బాగా కాస్తున్నాయి. దీంతో పనులు సరిగా చేయలేకపోతున్నాం. ఎండకు అలసిపోయి తక్కువ పనిచేస్తే తక్కువ కూలీ వస్తుంది. గతంలో మాదిరిగా వేసవి భత్యం అదనపు కూలీ వస్తే రోజుకు కనీసం రూ.190వరకు వచ్చేది. ఇప్పుడు రూ.140వరకు మాత్రమే వస్తుంది. దీంతో ఈ పనులకు వచ్చేకంటే ఇంటి దగ్గర ఉండటం మేలనిపిస్తుంది.

– కర్నాటి పరమేష్, కూలీ, మునుగోడు

సాఫ్ట్‌వేర్ మారడంతోనే ఈ పరిస్థితి

గత ఏడాది క్రితం వరకు ఉపాధిహామీ పథకం సాఫ్ట్‌వేర్ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండి పనులు చేయించేది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం పథకాన్ని తన ఆధీనంలోకి తీసుకొని నూతనంగా నేషనల్ ఇన్‌ఫార్మేటిక్ సెంటర్(ఎన్‌ఐసీ) సాఫ్ట్‌వేర్ రూపొందించి పనులు చేయిస్తుంది. దీంతో ఆ సాఫ్ట్‌వేర్‌లో వేసవి బోనస్ అవకాశం లేనికారణంగా వచ్చేది రానిది మేము చెప్పలేకపోతున్నాం. వేసవి బోనస్‌పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

– శ్రీనయ్య, ఏపీఓ, మునుగోడు

సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష



సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, పక్కన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

- రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, గ్రామాల్లో చేపట్టిన పనులను ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేటు పరంచేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు యత్నిస్తుందని, మోదీ సర్కారును గద్దె దించడమే బీఆర్‌ఎస్ లక్ష్యమన్నారు. ప్రధాని మోదీని ప్రశ్నించే వారిపై ఈడీ, సీబీఐలను ఉసిగొలిపి భయబ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్‌ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి, గుర్రం సైదులు, ఎంపీటీసీలు పాలడుగు హరికృష్ణ, నాయకులు గాజుల బుచ్చమ్మ, గుండగోని రాములు, ముప్పిడి యాదయ్య తదితరులున్నారు.

మాదిగలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నల్లగొండ టూటౌన్ : గెలిచిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందని ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ ఆడెపు నాగార్జునమాదిగ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కలిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బకరం శ్రీనివాస్‌మాదిగ, ఏడుకొండలు, స్వామి, శ్రీను, కమలమ్మ, దేవయ్య, సత్యనారాయణ, మోహన్, వెంకన్న, నాగరాజు, చిన్న, రాజు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

అంధత్వ నివారణే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

చిట్యాల : రాష్ట్రంలో అంధత్వ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్రాంపల్లిలో నిర్వహించిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, గ్రామసర్పంచ్ రత్నం పుష్ప, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీను, ఎంపీటీసీ దుబ్బ పద్మ, మండల కోఆప్షన్ సభ్యుడు మోసీన్, వెలిమినేడు వైద్యాధికారి నర్సింహ, శశిరేఖ, కృష్ణయ్య, నర్సింహ పాల్గొన్నారు.



చిట్యాల : గుండ్రాంపల్లిలో కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నీలగిరిని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : నీలగిరిని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి అన్నారు. స్వచ్ఛోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 1250పొదుపు సంఘాలకు చెందిన 8వేల మంది మహిళలతో పట్టణంలోని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణాచారి మాట్లాడుతూ.. రోడ్లు, ఖాళీ స్థలాల్లో చెత్త వేయవద్దని, తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. అనంతరం కమిషనర్ పొదుపు సంఘాల మహిళలో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజాఅలీ, సురిగి శంకర్, శ్రీనివాస్, మెప్మా టీఎంసీ శ్రీనివాస్, సీఓలు జ్యోతి, అనిల్, నర్సింహ, రాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో చేపడుతున్న సుందరీకరణ, రహదారుల విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి అన్నారు. శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పట్టణంలోని హైదరాబాద్‌రోడ్, ఎన్జీకాలేజీ వద్ద, బీటీఎస్ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు నరసింహారెడ్డి, అశోక్‌కుమార్, వెంకన్న, అధికారులు ఉన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

చిట్యాల : విద్యార్థులు పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని పుడమి సాహితి వేదిక అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ కె.శివరాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వనిపాకల జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పుడమి సాహితి వేదిక ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను బాల్‌రెడ్డి విద్యార్థులకు అందజేశారు. పెద్దకాపర్తిలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. వనిపాకలలో హెచ్‌ఎం సైదులుగౌడ్, పుడమి సాహితి వేదిక సేవా కన్వీనర్ షేక్ జాని, అఫ్షన్, కత్తుల హరి, పెద్దకాపర్తిలో గ్రామసర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపీటీసీ నీతా రమణారెడ్డి, ఉపసర్పంచ్ సత్యశ్రీ వెంకటేశం, ఎస్ఎంసీ చైర్మన్ ఆవుల మంజుల జానయ్య, నరేష్ పాల్గొన్నారు.

శాలిగౌరారం : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మామిడి తేజస్వీ అన్నారు. మండలంలోని శాలిగౌరారం, చిత్తలూరు, ఊట్కూరు గ్రామాల్లోని జెడ్పీ పాఠశాలల్లోని 150మంది ఎస్సెస్సీ విద్యార్థులకు శుక్రవారం శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు, ఇతర సామగ్రిని అందజేశారు. గురుజాల మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి దివంగతుడైన తన కుమారుడు పవన్‌కుమార్‌రెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బట్ట హరితవీరబాబు, వేముల లింగయ్య, ఎంపీటీసీ దాసరి ప్రమీల, లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ శంభులింగారెడ్డి, మారం వేణుగోపాల్‌రెడ్డి, బుడిగె శ్రీనివాసులు, రామలింగయ్యశర్మ, శ్రీనివాసులు, సర్వయ్య పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

కేతేపల్లి : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలను వారు సందర్శించారు. అనంతరం విద్యార్థులకు హాల్‌టికెట్లు పంపిణీ చేశారు. వారి వెంట పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.



శాలిగౌరారం : విద్యార్థులకు పరీక్షాసామగ్రి అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తేజస్వీ

'పది'లో మంచి ఫలితాలు సాధించాలి

చండూరు : పదోతరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని రాష్ట్ర పరిశీలకుల బృందం సభ్యులు మాదగోని శంకరయ్య, యూసుఫ్ ఉద్దీన్ అన్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలను సందర్శించి ప్రీ ఫైనల్ మూల్యాంకన పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.కరుణాకర్‌రెడ్డి, ఎడ్ల భిక్షం, మమత, వాసంతి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పాఠశాలల్లో ఘనంగా వీడ్కోలు వేడుకలు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంతో పాటు మండంలోని తొండల్‌వాయి, బి,వెల్లంల ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, ఆంథోని, వైద్యం శ్రీనివాస్, శ్రీనివాస్, లక్ష్మి, కవిత, జానకి, రాణి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

చిట్యాల : గ్రామంలో నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరిపై ఉందని పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపీటీసీ ముద్దసాని నీతారమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దకాపర్తిలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామ ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, ఎస్ఎంసీ వైస్‌చైర్మన్ నీలకంఠం నరేష్, వార్డుసభ్యులు తొల్పూరి లింగయ్య, గుండెపురి చంద్రయ్య, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆలయంలో గీతాయజ్ఞం

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని బీట్ మార్కెట్‌లో గల శ్రీ రామకోటి ఆలయంలో శుక్రవారం గీతాయజ్ఞం, శ్రీ రామకోటి లిఖిత పుస్తక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండారు వెంకటేశ్వర్లు, అర్చకులు, సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవాలి

కనగల్ : గర్భిణులు, బాలింతలు, బాలికలు, చిన్నారులు చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఎంపీపీ కరీంపాష, సీడీపీఓ నిర్మల తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీలత, మంజుల, ఏపీఎం నరహరి, ఏపీఎం సుధాకర్, అమరేందర్‌గౌడ్, పీహెచ్‌సీ డాక్టర్ వరుదిని, అంగన్‌వాడీ టీచర్లు, ఆశలు పాల్గొన్నారు.

మునుగోడు : పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు రోజూ ప్రతిఒక్కరూ తీసుకోవాలి సీడీపీఓ కవిత, మండల విద్యాధికారి కె.నర్సింహ సూచించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పలివెల, మునుగోడు గ్రామాల్లో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా గర్భిణులు, బాలింత, కిశోర బాలికలకు రక్తహీనత తెలుసుకునేందుకు వైద్యశిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పలివెల ఎంపీటీసీ చెర్కు కృష్ణయ్య, సూపర్‌వైజర్ సరస్వతి, రంగమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరంపేటలో చిరుధాన్యాలపై అవగాహన

మర్రిగూడ : మండలంలోని సరంపేట గ్రామంలో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల ఎగ్జిబిషన్, హెల్త్ బేబీ షో, చిరుధాన్యాలతో తయారు చేసి వంటకాలకు సర్పంచ్ వెనమళ్ల వెంకటమ్మమధుకర్ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మిర్యాల పద్మ, హెచ్‌ఎం సీహెచ్.శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ కలమ్మ, ఏఎన్‌ఎం జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

చండూరు : గర్భిణులు పోషకాహారం తీసుకోవడంతో ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష అన్నారు. శుక్రవారం మండలంలోని బంగారిగడ్డ అంగన్‌వాడీ కేంద్రంలో పోషక పక్షంలో భాగంగా బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గోపలాయపల్లి సర్పంచ్ గోసుల భద్రాచలం అన్నారు. శుక్రవారం మండంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గోపలాయపల్లి, మాధవఎడవల్లి, నక్కలపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం చేశారు. అనంతరం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సామ నరేందర్‌రెడ్డి, ఈద మాదవినర్సింహ, ఎంపీటీసీ అంజయ్య, సూపర్‌వైజర్‌లు అంజమ్మ, సరిత, ఉపసర్పంచ్ సైదులు, అంగన్‌వాడీ టీచర్లు గోసుల అనురాధ, విజయ, జాన్సీ, లక్ష్మి పాల్గొన్నారు.



కనగల్ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ కరీంపాష, సీడీపీఓ నిర్మల



మునుగోడు : పలివెల ఉన్నత పాఠశాలల్లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది

నకిరేకల్ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం



ధర్నా చేస్తున్న దైద రవీందర్, కౌన్సిలర్లు

నకిరేకల్ : నకిరేకల్ మున్సిపాలిటీ 2023–24 వార్షిక బడ్జెట్‌కు పాలకవర్గం ఆమోదం తెలిపింది. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన మున్సిపల్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఆదాయాలు రూ.36.77కోట్లు, వ్యయాలు రూ.37.32 కోట్లకు కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. సమావేశానికి జిల్లా అధికారి హాజరు కాకుండా ఎలా బడ్జెట్ ఆమోదిస్తారని కౌన్సిలర్‌లు గాజుల సుకన్య, దైద స్వప్న నిరసన తెలిపారు. 8వవార్డులో ఇటీవల నిర్మించిన డ్రెయినేజీపై స్లాబ్ వేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్లాబ్ వేయించాలని వార్డు కౌన్సిలర్ పన్నాల పావనిశ్రీనివాస్‌రెడ్డి కమిషనర్ బాలాజీకి వినతిపత్రం అందజేశారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

స్థానిక మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో జిల్లా అధికారి లేకుండా బడ్జెట్ ఆమోదించడాన్ని నిరసిస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట టీపీసీసీ నాయకుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ.. మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్, లేదా జాయింట్ కలెక్టర్ హాజరై ఆమోదించాలనే నిబంధన ఉందన్నారు. ఆ నిబంధనలు పాటించకుండా మున్సిపల్ బడ్జెట్‌ను ఏకపక్షంగా ఆమోదించుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలాజీ స్పందిస్తూ.. మున్సిపల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశం మెజార్టీ కౌన్సిలర్ల ఆమోదంతోనే ప్రవేశపెట్టామన్నారు. జిల్లా అధికారి హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అత్యవసర పరిస్థితుల్లో హాజరు కాలేదని వెల్లడించారు. ఈ బడ్జెట్ నివేదకను జాయింట్ కలెక్టర్ ఆమోదం కోసం పంపిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య, దైద స్వప్న తదితరులు పాల్గొన్నారు.

టోల్‌చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి



ఆందోళన చేస్తున్న నాయకులు, కార్మికులు

నల్లగొండ టూటౌన్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్‌చార్జీలను ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం డిమాండ్ చేశారు. టోల్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దండెంపల్లి సత్తయ్య, పోలె సత్యనారాయణ, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు కందుల అశోక్, వేముల వెంకన్న, మెట్ల వెంకన్న, యాదగిరి, సాయి పాల్గొన్నారు.

రామాలయంలో వైభవంగా గరుడ వాహనసేవ



రామగిరి : గరుడ వాహనసేవలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం గరుడ వాహనసేవ ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీరాముడు, సీత, లక్ష్మణులను గరుడవాహనంపై ఊరేగింపు నిర్వహించారు. అనంతరం హరికథా గానం భక్తులను అలరించింది. కార్యక్రమంలో చైర్మన్ చకిలం వేణుగోపాల్‌రావు, సభ్యులు శ్రీనివాసాచార్యులు, అర్చకులు రఘునందన్ భట్టాచార్య, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం

శాలిగౌరారం : మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం రాత్రి శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయంలో రాత్రి 10.30గంటలకు శ్రీసీతారాముల కల్యాణ వేడుకలను ఆలయ ధర్మకర్తలు, అర్చకస్వాములు శేషం రత్నమాచార్యులు, లక్ష్మణమూర్తిచార్యులు, జగన్మోహనాచార్యులు కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బట్ట హరితవీరబాబు, గొర వీరయ్య, బండారు శంకర్, పాక మౌనికయాదయ్య, ఎంపీటీసీలు జోగు సైదమ్మశ్రీనివాసులు, పాక రాములు, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, హతీష్‌రెడ్డి, చామల వెంకటరమణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయించాలని వినతి

మునుగోడు : దేశంలో 50శాతానికి పైగా ఉన్న బీసీల అభివృద్ధికి మండల్ కమిషన్ కమిటీ చేసిన సిఫారస్సులను అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని కోరుతూ శుక్రవారం కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయ మంత్రి రాందాస్‌అత్వాలే, సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ జాతీయ కార్యదర్శి రాజాను రాష్ట్ర బీసీ సంఘం నాయకులు ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్‌గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లిఖార్జున్, తదితరులు ఉన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

రామగిరి(నల్లగొండ) : బీఆర్‌ఎస్ పార్టీ తిప్పర్తి మండల ఆత్మీయ సమ్మేళనం శనివారం మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లిలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో పాటు రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, నల్లగొండ పార్టీ పరిశీలకుడు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

షర్మిలను అరెస్ట్ చేయడం తగదు

నకిరేకల్ : వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిలను అరెస్ట్ చేయడం తగదని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్ము శోభ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 8ఏళ్లుగా కేసీఆర్ అవినీతి పాలనను ఏఒక్క ప్రతిపక్ష పార్టీ కూడా ప్రశ్నించలేదని షర్మిల ధైర్యంతో ముందుకు వచ్చారని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటున్న షర్మిలకు వస్తున్న ఆదరణ చూసి కేసీఆర్ ప్రభుత్వం వరుస అరెస్టులు చేయిస్తుందన్నారు.

బోరుమోటారు ప్రారంభం

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీశివాంజనేయ స్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో రూ.85లతో ఏర్పాటు చేసిన బోరు మోటారును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, మాద లింగస్వామి, వల్లపు శ్రీనివాసరెడ్డి, రవీందర్‌రెడ్డి, రెడ్డిపల్లి స్వామి, శ్రీను, నాగరాజు, యాదగిరి, రాజశేఖర్, మహేష్ తదితరులు ఉన్నారు.